తెలుగు దినపత్రిక

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్త పత్రిక

05-06-2026

శుక్రవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 119

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4/–



తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి

People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575


# చదవని చదువుకు పట్టా!




విద్యుత్ శాఖలో విస్తుపోయే వాస్తవాలు

జన్యూనిటీ ఎలా వచ్చింది?

కన్వర్షన్ అయిన ఉద్యోగుల్లో అసలు ఎవరు? నకిలీ ఎవరు?

దూరవిద్య లేని కాలేజీల పట్టాలను ఎలా ధ్రువీకరించారు?

పీజీ ఇంక్రిమెంట్ కోసం వచ్చిన పట్టాలెన్ని.. అందులో ఎంత వాస్తవం?

**నిఘా విభాగం, సిరి న్యూస్:**
సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖలో వెలుగుచూసిన నకిలీ సర్టిఫికెట్ల భాగోతం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ అక్రమ దందాకు సంబంధించి రోజురోజుకూ విస్తుపోయే కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం సంగారెడ్డిలోనే కాకుండా, తెలంగాణ సదరన్ డిస్కమ్ పరిధిలోని పలు జిల్లాల్లో ఇదే తీరుగా వందలాది మంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగులుగా చలామణి అవుతున్నట్లు సిరి న్యూస్ పరిశోధనాత్మక కథనంలో షాకింగ్ నిజాలు తేలాయి. ఇందులో ఎక్కువగా 2010-2014 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన కొన్ని యూనివర్సిటీల పేరిట నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారే ఉన్నట్లు సమాచారం. ఇలా దొంగ పట్టాలతో ఒకరు ఇద్దరు కాదు.. భారీ సంఖ్యలోనే ఉద్యోగులు అక్రమంగా పదోన్నతులు, ఆర్థిక లబ్ధి పొందినట్లు తెలుస్తోంది.

**జెన్యూనిటీ ఎలా తెచ్చారు?**
సాధారణంగా విద్యుత్ శాఖలో ఉద్యోగం వచ్చాక, ఉద్యోగులు సమర్పించే సర్టిఫికెట్లు అసలా నకిలీయా అని నిర్ధారించేందుకు ఆయా కాలేజీలకు, యూనివర్సిటీలకు అధికారులు పంపుతారు. నిజంగా సెలవు పెట్టి,

మిగతా 2వ పేజీలో..



# చార్మినార్ వద్ద కేటీఆర్ సందడి

నిమ్రా కేఫ్‌లో ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల రుచి

పాతబస్తీ పర్యటనకు సంపూర్ణత్వం ఇరానీ చాయ్‌తోనే

ఎక్స్ వేదికగా కేటీఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్ 5 సిరి న్యూస్:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం పాతబస్తీ పర్యటనలో భాగంగా చార్మినార్ సమీపంలోని ప్రముఖ నిమ్రా కేఫ్ అండ్ బేకరీని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రసిద్ధ ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్లను ఆస్వాదించారు. అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన కేటీఆర్, హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వం ఉండదని పేర్కొన్నారు. చార్మినార్ పక్కనే ఉన్న నిమ్రా కేఫ్‌ను సందర్శించి అక్కడి ప్రత్యేక రుచులను ఆస్వాదించడం ఆనందంగా అనిపించిందని తెలిపారు.
కేటీఆర్ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఆయనను చూసేందుకు అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.



## పోలవరంతో భద్రాచలానికి ముంపు ప్రమాదం

గ్రామాలు, పరిశ్రమలకు జలగండమే

ముంపు బాధితులకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలి

శాశ్వత పునరావాసం కల్పించాలి

పీపీఏ సీఈఓకు మాజీమంత్రి హరీష్‌రావు లేఖ

2




## కీలక ఖనిజాల అబ్జర్వేటరీ శాటిలైట్ కేంద్రం ప్రారంభం

భారత్‌యూకే భాగస్వామ్యంలో మరో కీలక మైలురాయి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 4 సిరి న్యూస్ :**
భారత్‌యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) మధ్య క్రిటికల్ మినరల్స్ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం మరో కీలక మైలురాయి చేరుకుంది. 2025లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ద్వైపాక్షిక భేటీ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

# హైదరాబాద్‌లో ఎబోలా కలకలం

- సూడాన్ నుంచి వచ్చిన ప్రయాణికుడిలో లక్షణాల గుర్తింపు
- గాంధీ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డుకు తరలింపు
- నిర్ధారణ కోసం సీసీఎంబీకి శాంపిల్స్ పంపిన వైద్యులు




**హైదరాబాద్, జూన్ 4 సిరి న్యూస్:**
శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ అనుమానిత కేసు కలకలం రేపింది. సూడాన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ విదేశీ ప్రయాణికుడిలో ఎబోలా లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. విమానాశ్రయంలో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో ముహమ్మద్ అనే ప్రయాణికుడికి ఎబోలా వైరస్‌కు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో అతడిని వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులో

మిగతా 2వ పేజీలో..

## గంజాయి రవాణాపై ఈగిల్ కొరడా

అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

12.739 కిలోల ప్రీమియం హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

థాయ్‌లాండ్–హైదరాబాద్–ముంబై కేంద్రాలుగా నెట్‌వర్క్

40 మంది నిందితుల గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 4:**
మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై రాష్ట్ర ఈగిల్ ఫోర్స్ ఉక్కుపాదం మోపింది. థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు హైడ్రోపోనిక్ గంజాయిని

మిగతా 2వ పేజీలో..




## అమీర్‌పేట్‌లో భారీ అగ్నిప్రమాదం

సమీప దుకాణాలకు వ్యాపించిన అగ్నికీలలు

రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది

ప్రమాద కారణాలపై దర్యాప్తు

**హైదరాబాద్, జూన్ 4 సిరి న్యూస్:**
హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ ప్రాంతంలో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మైత్రివనం ఎదురుగా ఉన్న

మిగతా 2వ పేజీలో..




## రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచం: పొంగులేటి

భూముల విలువలపై సందేహాలకు టోల్‌ఫ్రీ, వాట్సాప్ నంబర్లు

రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చాం

ఫ్యూచర్ సిటీ రద్దు చేసే ప్రసక్తే లేదు

2

## మెట్రో వ్యవస్థకు ఎలాంటి నష్టం లేదు..

అమీర్‌పేట్ అగ్నిప్రమాదంపై స్పందించిన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ

మెట్రో స్తంభాలకు ఎలాంటి నష్టం జరగలేదన్న అధికారులు

కాలిపోయింది వినైల్ షీట్లే.. పుకార్లను ఖండించిన మెట్రో యాజమాన్యం

పొగతో ప్రయాణికులకు ఇబ్బంది.. యథావిధిగా కొనసాగిన మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,జూన్ 4 సిరి న్యూస్**
హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ మైత్రివనం సమీపంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (HMRL) ఉన్నతాధికారులు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న మెట్రో రైలు వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగలేదని హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు.

మిగతా 2వ పేజీలో..



## లాసెట్‌లో మాజీ మావోయిస్టు నేత ప్రతిభ

50 ఏళ్లు దాటినా చదువుపై పట్టుదల


TG LAWCET- 2026 :: RANK CARD
OSMANIA UNIVERSITY, HYDERABAD

LL.B. 5 YDC

Hall Ticket Number 22632201608

T THIRUPATHI

T VENKAT NARSAIAH

GANGAMMA

SC (GROUP III)

NA

MALE

LOCAL (OU AREA I.E. TELANGANA STATE)

Five * Seven | Marks | 57

Three * Four * Nine | Rank in Figure | 349

QUALIFIED

రాష్ట్ర స్థాయిలో 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ

లాయర్‌గా మారి పేదలకు సేవ చేయడమే లక్ష్యం

న్యాయ విద్య వైపు మాజీ మావోయిస్టు అగ్రనేత అడుగులు

2

## అంగన్‌వాడీలకు సెలవుల పొడిగింపు

2

# గంజాయి రవాణాపై ఈగిల్ కొరడా

**మొదటిపేజీ తరవాయి**

అక్రమంగా తరలిస్తున్న అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాను ఛేదించి భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకుంది. కస్టమ్స్ అధికారులు, పోలీసుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్‌లో 12.739 కిలోల ప్రీమియం హైడ్రోపోనిక్ గంజాయిని పట్టుకున్నారు. దర్యాప్తులో థాయ్‌లాండ్, హైదరాబాద్, ముంబై కేంద్రాలుగా భారీ నెట్‌వర్క్ నడుస్తున్నట్లు గుర్తించారు. మూడొందల మంది క్యారియర్లను వినియోగించి థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు అధిక టిహెచ్‌సీ శాతం కలిగిన గంజాయిని తరలించినట్లు ఈగిల్ ఫోర్స్ వెల్లడించింది. గతంలో అరుదైన వస్తువుల స్మగ్లింగ్‌లో పాల్గొన్న ఈ ముఠా 2023 నుంచి మాదకద్రవ్యాల రవాణాపై దృష్టి సారించినట్లు గుర్తించారు. 2026 ఏప్రిల్ 8న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన సోధా మొహసన్ బహదూర్ భాయ్ వద్ద 13.2 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం రాచకొండ పోలీసులు, కస్టమ్స్ అధికారుల సంయుక్త దర్యాప్తులో హరషద్ మన్‌సుఖ్ భాయ్ ప్రజాపతి, సందీప్ వాసాని అలియాస్ రాహుల్ జైన్‌లను అరెస్టు చేసి మరో 12.739 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన దల్ అబ్దుల్లా సదుద్దీన్ నాయ్ యువకులను ప్రలోభపెట్టి గంజాయి రవాణాకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ముంబైకి చెందిన హేమంగ్ ప్రమోద్ కెలుస్కర్, అతని సోదరుడు సుధాంశు కెలుస్కర్ ఈ రాకెట్ ప్రధాన సూత్రధారులుగా విచారణలో తేలింది. థాయ్‌లాండ్‌లో క్లబ్ వ్యాపారాన్ని అడ్డాగా చేసుకుని స్మగ్లింగ్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 40 మంది నిందితులను గుర్తించగా, పలువురిని అరెస్టు చేశారు. మరికొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే 1908 నంబర్‌కు లేదా ఈగిల్ ఫోర్స్ అధికారిక మార్గాల ద్వారా తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు.

# రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచం: పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 4 సిరి న్యూస్:**

రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో రిజిస్ట్రేషన్ ఫీజులను యథాతథంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

గచ్చిబౌలిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడారు. భూముల విలువలను శాస్త్రీయ పద్ధతిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సవరించామని, సవరించిన విలువలపై అభ్యంతరాలు, సందేహాలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ *1800 599 4788, వాట్సాప్ నంబర్ **8247619983*కు తెలియజేయవచ్చని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల కనీస విలువను ఎకరానికి రూ.2.75 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.5 లక్షలు, హెచ్‌ఎండీఏ పరిధిలో రూ.10 లక్షలు, ఓఆర్‌ఆర్ పరిధిలో రూ.15 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న సుమారు 3,500 ఫైళ్లను పరిష్కరించామని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భూములకు సంబంధించిన అన్ని రికార్డులను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు రద్దు చేసే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని, మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 13 క్లస్టర్లుగా ఈ భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.




# అమీర్‌పేట్‌లో భారీ అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

కేఎస్‌ఆర్ ఫ్యాషన్స్ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

భవనం నుంచి ఎగిసిపడిన అగ్నికీలలు వేగంగా వ్యాపించడంతో సమీపంలోని దుకాణాలకు కూడా మంటలు అంటుకున్నాయి. మంటలు క్రమంగా విస్తరిస్తుండటంతో వ్యాపారులు, స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో కొంతసేపు ట్రాఫిక్ రద్దీ నెలకొంది. భద్రతా చర్యల్లో భాగంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా, ప్రాణనష్టం జరిగిందా అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ప్రమాదానికి దారితీసిన కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టనున్నారు.




# కీలక ఖనిజాల అబ్జర్వేటరీ శాటిలైట్ కేంద్రం ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

క్రిటికల్ మినరల్స్ సప్లై చైన్ అబ్జర్వేటరీ ఏర్పాటు చేస్తామని చెప్పిన నేపథ్యంలో తాజాగా ఈ కేంద్రం ప్రారంభమైంది. భారత్ యూకే క్రిటికల్ మినరల్స్ గ్లోబల్ సప్లయ్ చైన్ అబ్జర్వేటరీ (జీఎస్‌సీవో) శాటిలైట్ కేంద్రాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి యూకే ఫారిన్ సెక్రటరీ ఇవెట్ కూపర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన, స్థిరమైన, విశ్వసనీయమైన క్రిటికల్ మినరల్స్ సప్లయ్ చైన్ వ్యవస్థ నిర్మాణంలో ఈ అబ్జర్వేటరీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు వెన్నెముకగా మారుతున్నాయని, ప్రపంచంలోని అతిపెద్ద డిజిటల్ మెటీరియల్ ఫ్లో మ్యాప్ రూపకల్పనలో ఈ అబ్జర్వేటరీ ముఖ్య కేంద్రంగా నిలవనుందని వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ లక్ష్యంతోనే 4 బిలియన్ డాలర్ల జాతీయ క్రిటికల్ మినరల్స్ మిషన్‌ను ప్రారంభించామని తెలిపారు. మినరల్స్ వెలికితీత, ఎక్స్‌ప్లొరేషన్, ప్రాసెసింగ్, రీసైక్లింగ్, ఇన్నొవేషన్స్ వంటి విషయాల్లో వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. క్రిటికల్ మినరల్స్ రీసైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు 180 మిలియన్ డాలర్ల ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా తొమ్మిది సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పారిశ్రామిక వ్యర్థాల నుంచి విలువైన మినరల్స్, విదేశాల్లో మినరల్స్‌ను తవ్వడం వంటి చర్యలు చేపడుతున్నామని, మినరల్స్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక విధానపరమైన సంస్కరణలు చేపడుతోందని ఆయన చెప్పారు. పారదర్శకంగా ఈఆక్షన్, ప్రైవేట్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతోపాటు, జూనియర్ మైనింగ్ కంపెనీలకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. వేగవంతంగా అనుమతులు అందిస్తూ మినరల్స్ రంగంలో పెట్టుబడులకు ప్రపంచంలోనే అత్యంత అనుకూలమైన దేశంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బ్రిటిష్ పరిశ్రమలు, పెట్టుబడిదారులు, సాంకేతికరంగ సంస్థలు భారత క్రిటికల్ మినరల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యూకేకు ఉన్న మినరల్ ప్రాసెసింగ్, ఎక్స్‌ట్రాక్షన్ టెక్నాలజీ భారత దేశంలోని ఎలక్ట్రిక్ వాహనాలు, డిఫెన్స్, ఏరోస్పేస్, సెమీ కండక్టర్ రంగాల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులో ఈ అబ్జర్వేటరీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిటికల్ మినరల్ ఇంటెలిజెన్స్ కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమలు, పరిశోధకులు, పెట్టుబడిదారులకు ఈ అబ్జర్వేటరీ విలువైన సమాచారం అందిస్తుందన్నారు. కేంద్ర గనుల శాఖ, ఐఐటీ (ఐఎస్‌ఎం) ధన్‌బాద్, టెక్స్‌మిన్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలోని టెక్నాలజీ ట్రాన్స్‌లేషన్ రీసెర్చ్ పార్క్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో యూకే విదేశాంగ శాఖ ప్రతినిధులు, బ్రిటిష్ హై కమిషన్ అధికారులు, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, ఐఐటీ (ఐఎస్‌ఎం) ధన్‌బాద్, టెక్స్‌మిన్, కేంద్ర గనుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలవరంతో భద్రాచలానికి ముంపు ప్రమాదం

**హైదరాబాద్, జూన్ 4 సిరి న్యూస్:**

పోలవరం పూర్తి స్థాయి నీటి మట్టం 45.72 మీటర్లు కాగా, భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి కూడా సరిగ్గా అదే 45.72 మీటర్లు కావడం గమనార్హం.. దీంతో ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలానికి ఎల్లప్పుడూ ముంపు ప్రమాదం పొంచివుంటుందని బీఆర్ ఎస్ నేత హరీశ్‌రావు, పీపీఏ సీఈఓకు రాసిన లేఖలో వెల్లడించారు. భద్రాచలం వద్ద గోదావరి నది లోతైన బెడ్ లెవల్ 26 మీటర్లు కాగా, పోలవరం పూర్తయితే బ్యాక్ వాటర్ ప్రభావంతో భద్రాచలంలో ఎప్పుడూ 13.15 మీటర్ల నుంచి 17.72 మీటర్ల మేర నీరు నిలిచి ఉంటుందన్నారు. 2021లో కాఫర్ డ్యామ్ పూర్తయిన తర్వాత వచ్చిన బ్యాక్ వాటర్‌తో 2022లో భద్రాచలం, బూర్గంపాడు, సారపాకల్లో భారీ నష్టం వాటిల్లడమే కాకుండా, భద్రాచలం పట్టణం 40 శాతం జలమయమై, లక్ష మందికి పైగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. 2022లో 22 లక్షల క్యూసెక్కులకే ఇంత నష్టం జరిగితే, భవిష్యత్తులో ప్రాజెక్టు డిజైన్ ప్రకారం 36 లక్షల నుంచి 50 లక్షల క్యూసెక్కుల వరద వస్తే తెలంగాణకు ఊహించని ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. కేవలం గ్రామాలకే కాకుండా భారీ పరిశ్రమలకు కూడా బ్యాక్ వాటర్ ముప్పు వున్నదన్నారు. దాదాపు 5 వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఐటీసీ పేపర్ బోర్డ్స్, హెవీ వాటర్ ప్లాంట్, దుమ్ముగూడెం జలవిద్యుత్ ప్రాజెక్టులకు అనుక్షణం ప్రమాదం పొంచి వుంటుందన్నారు. ఈ పరిశ్రమలతో పాటు 36 గ్రామాల పరిధిలోని 184 చదరపు కిలోమీటర్ల మేర ముంపు ప్రభావం పడుతోందని ఐఐటీ, వ్యాప్కోస్ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ముంపు వల్ల పదే పదే నష్టపోతున్న సుమారు 2,000 కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారంతో పాటు పూర్తి స్థాయి పునరావాసం కల్పించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భద్రాచలం డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానంగా ఉన్న 8 అవుట్ ఫాల్ రెగ్యులేటర్లు బ్యాక్ వాటర్ ముప్పును ఎదుర్కొంటున్నాయి, కాబట్టి వరద నీటిని గోదావరిలోకి పంపేందుకు తక్షణమే పంపింగ్ స్టేషన్లు, ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించాలని కోరారు. భద్రాచలం వద్ద కొత్తగా 5 కిలోమీటర్ల మేర కరకట్టల నిర్మాణం చేపట్టడంతో పాటు, బూర్గంపాడు, సారపాక తదితర ముంపు గ్రామాలకు రక్షణ గోడలు నిర్మించి పరిహారం అందించాలని కోరారు. తెలంగాణలో పోలవరం ముంపు సమస్యల పరిష్కారం, పునరావాస పనుల పర్యవేక్షణ కోసం భద్రాచలంలో



వెంటనే ప్రత్యేకంగా పీపీఏ డివిజన్ ఆఫీసును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీలకు సెలవుల పొడిగింపు

**హైదరాబాద్, జూన్ 4 సిరి న్యూస్:**

రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను జూన్ 13 వరకు పొడిగించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝా, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14 ఆదివారం కావడంతో జూన్ 15 నుంచి కేంద్రాలు తిరిగి ప్రారంభమవుతాయి.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతుండటంతో చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే చిన్నారులు వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు గురయ్యే అవకాశం ఉండటంతో ముందుజాగ్రత్త చర్యగా సెలవులను పొడిగించారు.

అయితే గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం ఉండదని అధికారులు తెలిపారు. సంబంధిత సేవలను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ఎబోలా కలకలం

**మొదటిపేజీ తరువాయి**

ఉంచారు. నిర్ధారణ పరీక్షల కోసం అతడి శాంపిల్స్‌ను సీసీఎంబీకి పంపినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల ఫలితాలు వచ్చే వరకు వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఎబోలా అనుమానిత లక్షణాలతో వ్యక్తిని గుర్తించడం ఇదే తొలిసారి కావడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఇదిలా ఉండగా, మధ్య ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి కొనసాగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు జాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఎబోలా ప్రభా



విత దేశాల నుంచి వచ్చే వారిని క్షుణ్ణంగా పరీక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రయాణికుడికి నిజంగా ఎబోలా వైరస్ సోకిందా లేదా అనేది పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## లాసెట్‌లో మాజీ మావోయిస్టు నేత ప్రతిభ

**జగిత్యాల, జూన్ 4:**

మావోయిస్టు ఉద్యమ పంథాను వీడి విద్యను ఆయుధంగా ఎంచుకున్న మాజీ మావోయిస్టు అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ లాసెట్‌లో ప్రతిభ చాటారు. ఇటీవల విడుదలైన లాసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 349వ ర్యాంకు సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. జగిత్యాల జిల్లాకు చెందిన దేవ్‌జీ గత నెల 12న కోరుట్లలో నిర్వహించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు కూడా రాశారు. 50 ఏళ్లు దాటిన వయసులోనూ చదువుపై ఆసక్తి కోల్పోకుండా పట్టుదలతో కృషి చేసి లాసెట్‌లో మెరుగైన ర్యాంకు సాధించడం విశేషంగా నిలిచింది.

న్యాయ విద్యను అభ్యసించి భవిష్యత్తులో న్యాయవాదిగా మారాలని, పేదలు, నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని దేవ్‌జీ తెలిపారు. ఒకప్పుడు అడవుల్లో ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడిన ఆయన, ఇప్పుడు చట్టబద్ధ మార్గంలో కోర్టుల ద్వారా ప్రజల పక్షాన నిలబడాలని నిర్ణయించుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## మెట్రో వ్యవస్థకు ఎలాంటి నష్టం లేదు..

**మొదటిపేజీ తరువాయి**

మెట్రో రైలు సర్వీసులు ఎప్పటిలాగే పూర్తి సురక్షితంగా, సాధారణంగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే మెట్రో సిబ్బంది అప్రమత్తమై ప్రభావితమైన ఆస్తులపై లోతైన అంచనా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో దట్టమైన పొగ వ్యాపించడం వల్ల ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగిన మాట వాస్తవమేనని, అయితే దీనివల్ల మెట్రో రైలు కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని, రైళ్ల రాకపోకలు యథావిధిగా కొనసాగాయని ఎండీ వివరించారు. కొన్ని మీడియా సంస్థల్లో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. మెట్రో స్తంభాలపై (పిల్లర్లపై) అమర్చిన ప్రకటనల బోర్డుల వినైల్ షీట్లు మాత్రమే మంటల తీవ్రతకు కాలిపోయాయని, అంతకుమించి మెట్రో వ్యవస్థ యొక్క ప్రధాన నిర్మాణాలు, కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేశారు. అందువల్ల మెట్రో ప్రయాణికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెట్రో ప్రయాణం పూర్తిగా సురక్షితమని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ భరోసా ఇచ్చారు.

# చదవని చదువుకు పట్టా!

**మొదటిపేజీ తరువాయి**

కష్టపడి చదివిన వాళ్లకు నేరుగా విద్యాసంస్థల నుండి సంకేతం వస్తుంది. కానీ, డబ్బులు పెట్టి నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసిన కిలాడీలు మాత్రం తమ సొంత శాఖలోని సదరు అధికారులను లోబరుచుకుంటున్నారు. తామే స్వయంగా ఆయా రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు వెళ్లి 'జెన్యూనిటీ' సర్టిఫికెట్ తెచ్చుకుంటామని పర్మిషన్ తీసుకుంటారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. వీరు తెచ్చే సర్టిఫికెట్లలో కొందరు చదివిన కాలేజీలే ఉనికిలో ఉండవు, కానీ జెన్యూనిటీ లేటర్ మాత్రం పక్కాగా వచ్చేస్తుంది. ఒకే శాఖకు చెందిన సిబ్బంది కావడంతో ఉన్నతాధికారులు కూడా ఎక్కువగా అనుమానించకపోవడాన్ని ఆసరాగా చేసుకుని, నకిలీని అసలుగా మార్చేసి తిప్ప వేశారు.

**కన్వర్షన్ ..పీజీ ఇంక్రిమెంట్ల కోసమే ఈ ఆరాటం**

తెలంగాణ ఏర్పాటుకు ముందు అంటే 2010 2014 వరకు తెలంగాణ సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో భారీగా పలు యూనివర్సిటీల నుండి సర్టిఫికెట్లు వెల్లువెత్తాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే జేఎల్‌ఎం, ఏఎల్‌ఎమ్ లు జూనియర్ అసిస్టెంట్‌గా మారాలన్నా, లేదా సబ్ ఇంజనీర్ పోస్టులోకి రావాలన్నా వరుసగా డిగ్రీ, డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ కనీస అర్హతలుగా ఉండాలి. ఈ అర్హతలు సాధించడానికి ఉద్యోగులు శాఖాపరమైన అనుమతి పొంది, పరీక్షల సమయంలో అర్న్డ్ లీవ్ పెట్టాలి. కానీ, కొందరు ఉద్యోగులు అసలు విధులకు ఒక్క రోజు కూడా లీవ్ పెట్టకుండానే అద్భుతంగా పట్టాలు సంపాదించి, వేరే పోస్టులకు కన్వర్షన్ అయిపోవడం ఇక్కడ గమనార్హం.

**కోర్సు లేని కాలేజీల్లో పట్టాలు.. కరీంనగర్ కేంద్రంగా దందా**

విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్ అనేది అత్యంత కీలకమైన పోస్ట్. ఈ పోస్టుకు ఓఅండ్‌ఎమ్ కార్మికులు కన్వర్షన్ అవ్వడానికి ప్రమోషన్లలో ప్రత్యేక కోటా ఉంటుంది. దీనిని టార్గెట్ చేసిన కొందరు అక్రమార్కులు.. అసలు సాంకేతిక విద్యలో సదరు కోర్సే లేని కాలేజీల నుండి కూడా ఇంజనీరింగ్ పట్టాలు పొంది, వాటికి జెన్యూనిటీ కూడా తెచ్చుకున్నారంటే వీరి ప్లాన్ ఎంత పక్కాగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ మొత్తం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారానికి తెలంగాణ ఏర్పాటుకు ముందు కరీంనగర్ కేంద్రంగా సాగిన కొన్ని స్టడీ సెంటర్లు అడ్డాగా మారాయి. అక్కడి నిర్వాహకులు ఉద్యోగుల అవసరాన్ని బట్టి లక్షలాది రూపాయలు వసూలు చేసి దొంగ సర్టిఫికెట్లు అప్పజెప్పినట్లు సమాచారం.

**రాజస్థాన్ విద్యాపీఠ్ లీలలు**

2014 వరకు విద్యావ్యవస్థలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ విధానం లేకపోవడం ఈ మాఫియాకు మరింతగా కలసివచ్చింది. కేవలం స్టడీ సెంటర్ల రిజిస్ట్రేషన్ల ఆధారంగానే యూనివర్సిటీల జాబితాలు ఉండేవి. దీంతో స్టడీ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం ఎప్పటికప్పుడు విద్యార్థుల జాబితాలను వెనక్కి ముందరకి మార్చేసేవారని తెలిసింది. కరీంనగర్‌లోని ఈ స్టడీ సెంటర్ల ద్వారా 20102014 మధ్యకాలంలో దూరవిద్య లో దాదాపు 5 వందల పైచిలుకు మంది విద్యాభ్యాసం చేసినట్లు రికార్డులు చెబుతున్నాయ్ . ఇందులో ప్రధానంగా రాజస్థాన్ విద్యాపీఠ్, ఐఏఏసి వంటి డీమ్డ్ యూనివర్సిటీల పేరిటే ఎక్కువ మంది అడ్మిషన్లు పొంది దొంగ పట్టాలు సృష్టించారు.ఐతే ఈ పక్కాగా నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న వారిలో ఒక్క విద్యుత్ శాఖ మాత్రమే కాకుండా వివిధ శాఖల్లో ఆ సర్టిఫికెట్లను వినియోగించి లబ్దిపొందినట్టు తెల్సింది.

**ఉన్నత స్థానాల్లో నకిలీల హవా**

ఇలా దొంగ దారిలో విద్యాభ్యాసం చేసి జెన్యూనిటీలు తెచ్చుకున్న కొందరు అక్రమార్కులు.. కనీసం తాము చదువుకుంటున్నట్లు విద్యుత్ శాఖ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు, కనీసం పరీక్షలకని సెలవు కూడా పెట్టలేదు. ఇలాంటి నకిలీ సర్టిఫికెట్లతో పదోన్నతులు పొందిన కొందరు వ్యక్తులు ప్రస్తుతం ఏకంగా ఉన్నత అధికార హోదాల్లో కూర్చోవడం విద్యుత్ శాఖకే సిగ్గుచేటుగా మారింది. వీటికి తోడు, విద్యుత్ శాఖలో పీజీ చదివిన వారికి ఇచ్చే ప్రత్యేక అదనపు ఇంక్రిమెంట్ల కోసం కూడా చాలా మంది ఈ నకిలీ పట్టాలనే ఆధారంగా చేసుకున్నట్లు వెల్లడైంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి 20102014 మధ్య కాలంలో నిబంధనలకు విరుద్ధంగా డిపార్ట్‌మెంట్‌లో దాఖలైన అన్ని సర్టిఫికెట్లపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపితే.. విద్యుత్ శాఖలోని నకిలీల తిమింగలాలు ఎన్నో బయటకు రావడం ఖాయం.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

### పోలీసుల పనితనానికి బాధితుల కృతజ్ఞతలు



**పాపన్నపేట, జూన్ 4 (సిరి న్యూస్) :**

సెల్‌ఫోన్లు పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులకు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ గురువారం రికవరీ చేసిన 10 సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు పోలీస్ స్టేషన్‌లో 544 మంది బాధితులకు సెల్ ఫోన్లు అదజేసినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక చర్యలు చేపట్టి సీఈఐఆర్ (CEIR) పోర్టల్ సహాయంతో మొత్తం 553 ట్రెసాబులిటీ చేసి 544 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు .రికవరీ చేసిన చరవాణులను సంబంధిత బాధితులకు దశలవారీగా అప్పగిస్తున్నామని తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సీఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి తిరిగి యజమానులకు అప్పగించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రికవరీ చేసిన తమ సెల్‌ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసుల సేవలను అభినందిస్తూ, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**తూప్రాన్ జూన్ 4 సిరి న్యూస్**

తూప్రాన్ మండలంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మండలంలోని మూడు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు దాతర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎం ఏ ఓ గంగుమల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, అభ్యర్థనలు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారుల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది మూడు గ్రామాలలో గ్రామ సభలకు హాజరై ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు పిల్లల పట్ల వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు గ్రామాలలో ప్రజలకు సూచనలు ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు

## తూప్రాన్ అక్షర స్కూల్ లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినులు వినూత్న ప్రదర్శన



**తూప్రాన్ జూన్ 4 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని అక్షర స్కూల్ లో గురువారంప్రపంచ పర్యావరణ దినోత్సవం ఉపాధ్యాయినులు వినూత్న ప్రదర్శన చేపట్టారు.పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని పర్యావరణ హిత ధరిత్రియే పుడమి జనులకు రక్షణ అని సందేశాలనిస్తూ ప్లే కార్డులు ప్రదర్శించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీ మాట్లాడుతూ.బాల్యం నుండే విద్యార్థులకు పర్యావరణం పట్ల దేశ సంస్కృతి సాంప్రదాయాలు గౌరవ మర్యాదల పట్ల అవగాహన కలిగించాలన్నారు.

## టెక్నో పొలిటిషియన్' పిలుపు గౌరవంగా భావిస్తున్నా

### హరీష్ అన్న ఆశీర్వాదం మరింత బాధ్యతను ఇచ్చింది

### బీఆర్ ఎస్ యువ నాయకుడు సాయిచరణ్ గౌడ్

**రామచంద్రపురం, జూన్ 04, (సిరి న్యూస్):**



"హరీష్ అన్న ఆశీర్వాదం, టెక్నో పొలిటిషియన్ అనే పిలుపు నాకు మరింత బాధ్యతను ఇచ్చింది" అని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ పేర్కొన్నారు.పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన ఆయన మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకం మరియు ప్రోత్సాహం మరింత కృషి చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ప్రజా సేవలో మరింత సమర్థవంతంగా పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.పార్టీ మార్గదర్శకత్వంలో యువత అభివృద్ధి, సాంకేతికత ఆధారిత రాజకీయ అవగాహనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు లభించిన గుర్తింపు బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

## ప్రకృతిని ప్రేమిద్దాం.. భావితరాలను కాపాడుదాం

- **పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
- **ప్రకృతి పరిరక్షణే వాతావరణ సంక్షోభానికి పరిష్కారం**
- **ప్రకృతే భావితరాల భవిష్యత్తుకు భరోసా: డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు**



**రామచంద్రపురం, జూన్ 5 (సిరి న్యూస్):**

ప్రకృతి పరిరక్షణ ద్వారానే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, పెరుగుతున్న వాతావరణ వేడి, కాలుష్య ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ఉత్తమ భద్రతాధికారి డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన సందేశంలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు.ప్రతి ఏడాది జూన్ 5న నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వేదికగా నిలుస్తోందని తెలిపారు. ఈ ఏడాది "ప్రకృతి స్ఫూర్తితో.. వాతావరణ పరిరక్షణ కోసం.. భావితరాల భవిష్యత్తు కోసం" అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి పేరుతో అడవుల నరికివేత, వేగవంతమైన నగరీకరణ, పారిశ్రామికీకరణ కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వనరుల అధిక వినియోగం, కాలుష్యం పెరుగుదల వల్ల వాతావరణ మార్పులు తీవ్రరూపం దాలుస్తున్నాయని తెలిపారు.జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతోందని, కాలుష్యం ప్రభావంతో నేల, నీరు, గాలి నాణ్యత క్షీణించి మానవ ఆరోగ్యంతో పాటు జీవరాశి మనుగడపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు.ప్రకృతి వనరుల వినియోగంలో పొదుపు పాటించడం అత్యవసరమని పేర్కొంటూ, "మాట పొదుపు చేస్తే వ్యక్తికి మేలు.. ధనం పొదుపు చేస్తే కుటుంబానికి మేలు.. ప్రకృతి వనరులను పొదుపు చేస్తే ప్రపంచానికే మేలు" అని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు.చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, కాలుష్య నియంత్రణ ద్వారా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు అందించాలంటే ప్రకృతిని గౌరవించడం, ప్రేమించడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

## సుచిత్రలో ఘనంగా "స్ప్రింట్ డయాగ్నస్టిక్స్" మొదటి వార్షికోత్సవ కార్యక్రమం.

- **ముఖ్య అతిధిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి (సిరి న్యూస్ జూన్ 4)**

జీడిమెట్ల సుచిత్రలోని స్ప్రింట్ దయాగ్నస్టిక్స్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్సలో బయో ఫైర్ అనే నూతన టెక్నాలజీతో అత్యుత్తమ సేవలను అందించడం ప్రజల పట్ల వారికి ఉన్న సేవా దృక్పదాన్ని తెలియజేస్తుంది. ప్రజా సేవలో అద్భుత టెక్నాలజీతో ముందుకు సాగుతున్న "స్ప్రింట్ దయాగ్నొస్టిక్స్" మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం స్ప్రింట్ దయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్ప్రింట్ దయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, స్ప్రింట్ దయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఆటో బలరాం, నదీమ్ రాయ్, చంద్ర శేఖర్ రెడ్డి, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, డీజే రమేష్, బాబీ, మహేష్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి పాల్గొన్నారు.







## మౌలిక వసతుల కల్పనకే ప్రథమ ప్రాధాన్యత

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **తెల్లాపూర్‌లో రూ.87 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రామచంద్రపురం, జూన్ 4,(సిరి న్యూస్):**

పటాన్చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్లను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ, మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని హుడా కమాన్ నుంచి రేడియం రోడ్డు వరకు ప్రధాన రహదారి మీడియన్, పాత్‌వే అభివృద్ధి పనులకు రూ.87 లక్షలతో గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు అవసరమని ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తెల్లాపూర్ ప్రాంతంలో దీర్ఘకాలంగా ఉన్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు



సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, శ్రీకాంత్, ఉమేష్, రవీందర్ రెడ్డి, నాగరాజు, బల్దియా ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతంలో ముగిసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 04 (సిరి న్యూస్):**

"అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు" అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతికశాస్త్ర విభాగం నిర్వహించింది. పాఠశాల మరియు యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడం



లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు.కార్యక్రమంలో శాస్త్రీయ ఆలోచన, క్రియాశీల అభ్యాసం, భావనాత్మక స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆధునిక విద్యా సాంకేతికతలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాలు, సిమ్యులేషన్లు, విద్యార్థుల మూల్యాంకన వ్యూహాలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం వంటి సమకాలీన భౌతికశాస్త్ర అంశాలను చర్చించారు. డీఐవై ఫిజిక్స్ కిట్లు, వినూత్న బోధనా పద్ధతులు, ప్రయోగాత్మక అభ్యాసంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.

## కొంపల్లి యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్లో ABVP నాయకుల ధర్నా.

**కొంపల్లి.జూన్.04(సిరి న్యూస్).**

ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తూ నడిపిస్తున్న కొంపల్లిలో యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం నాడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్ పల్లి విభాగ్ మేడ్చల్ జిల్లా కొంపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో దూలపల్లిలో స్థానికంగా ఉన్నటువంటి యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్లో ధర్నా నిర్వహించారు. అనంతరం కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తూ జూన్ 12వ తారీకు నాడు ప్రారంభించిన పాఠశాలను జూన్ 1వ తేదీన మొదలు పెట్టి ఫీజు వసూలు చేయడం పనిగా పెట్టుకొని తల్లితండ్రుల నుంచి రక్తం పీల్చుకొని లక్షల లక్షలు వసూళ్లు చేస్తున్నారని మండిపడ్డారు.విద్యార్థులకు వాల గ్రూప్స్ లో లింక్లు పెట్టీ యూనిఫాం ఫీజు 8000,పుస్తకాల ఫీజు 6000 అంటూ అడ్డు అదుపు లేకుండా పాఠశాల బైట అమ్మడం జరుగుతుందని ప్రభుత్వం పెట్టిన నియమాలను పాటించకుండా ఇష్టానుసారంగా నడుస్తున్నటువంటి యూనిసెంట్ స్కూల్ అనుమతినీ వెంటనే రద్దు చేసి పాఠశాలను సీజ్ చేయాలని విద్యాశాఖ అధికారులను వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ,కార్యకర్తలు చందూ, కార్తీక్,విష్ణు.సాయి శర్మ తదితరులు ఏబివిపి నాయకులు పాల్గొన్నారు.




## యువ క్రీడాకారులకు ఉచిత శిక్షణ శిబిరం

- **30 రోజుల క్రీడా శిక్షణతో ప్రతిభావంతుల గుర్తింపు లక్ష్యం**
- **మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్**
- **క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, స్కేటింగ్‌లో ప్రొఫెషనల్ ట్రైనింగ్**
- **తెల్లాపూర్‌లో పిల్లలు, యువతకు గొప్ప అవకాశం**

**రామచంద్రపురం, జూన్ 04, (సిరి న్యూస్):**

తెల్లాపూర్‌లోని సి స్పోర్ట్స్ అకాడమీ కాంప్లెక్స్ లో మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ గారి నేతృత్వంలో 5 నుండి 21 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు యువతకు 30 రోజుల ఉచిత ప్రొఫెషనల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ మరియు స్కేటింగ్ వంటి క్రీడలలో



నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న యువతకు ప్రాథమిక స్థాయి నుండి ప్రొఫెషనల్ స్థాయి వరకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ శిబిరానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 12 జూన్ 2026గా నిర్ణయించారు. ఆసక్తి గల అభ్యర్థులు నమోదు చేసుకోవాలని సూచించారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ మరియు పోటీ భావనను పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# మెదక్ డిటీఓగా శ్రీకాంత్ చక్రవర్తి.!

- స్కూల్ బస్సులపై ప్రత్యేక నిఘా.
- ప్రతి వెహికల్ పై ఫిట్నెస్ తప్పనిసరి...
- ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పటిష్ట చర్యలు.
- డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీకాంత్ చక్రవర్తి.

మెదక్ జూన్,4(సిరిన్యూస్)



మెదక్ జిల్లా రవాణా శాఖ అధికారిగా ఏ శ్రీకాంత్ చక్రవర్తి బాధ్యతలు చేపట్టారు.కరీంనగర్ ఎంవిఐ గా విధులు నిర్వహించిన ఆయన ప్రమోషన్ తో మెదక్ జిల్లా రవాణా శాఖ అధికారిగా నియమితులయ్యారు.రా ష్ట్ర ప్రభుత్వం పటిష్టత్మాకంగా చెప్పాట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా నిర్వహిస్తా నన్నారు. మోటర్ వాహనాల చట్ట ప్రకారం రోడ్డు భద్రత నిబంధనలు మరియు పన్నుల వసూలు సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తాన న్నారు. రవాణా మరియు వాణిజ్య వాహనాలకు కచ్చితమైన ఫిట్నెస్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా రెన్యూవల్ చేసుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్కూల్ బస్సుల ఫిట్నెస్ వేగవంతంగా నిర్వహిస్తున్నమని ఇప్పటి వరకే 50% శాతం ఫిట్నెస్ చేశామని మిగతా బస్సులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి కాలం చెల్లిన బస్సులను తిరస్కరిస్తామని తెలిపారు.మోటర్ వాహనాల చట్టం ప్రకారం కాలం చెల్లిన వాహనాలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.నూతన వాహనాలకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్, మరియు వాహదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసు కుంటామని తెలిపారు.

# నిరంతరం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 4

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.

# ప్రైవేటుకొద్దు సర్కారు బడి ముద్దు.!

- బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలి.
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జూన్,04(సిరిన్యూస్)





ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలని,విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్ధ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లి దండ్రులకు వివరించాలని,వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాలు

కుత్బుల్లాపూర్.జూన్.04(సిరి న్యూస్).



12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా జీడిమెట్ల డివిజన్లో నేడు నిర్వహించనున్న" ఏక్ పెడ్ మా కే నామ్ " (ఒక మొక్క అమ్మ పేరుతో) వృక్షారోపణ కార్యక్రమం మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మరియు రాష్ట్ర బృందాల సూచనల మేరకు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు అన్నారు.ఈ సందర్భంగా సంబంధిత బూతు అధ్యక్షులకు ప్రతి బూత్ పరిధిలో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్పొరేటర్లు మరియు పార్టీ శ్రేణులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.అంతే కాకుండా నిర్వహించిన ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు మరియు వివరాలను వెంటనే సరళ్ యాప్ (Saral App) పొందుపరచాలని సూచనలు చేసారు.

# కులవృత్తుల అభివృద్ధిలో నా సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయి

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూన్ 4



కుత్బుల్లాపూర్ మండల్ స్వర్ణకార సంఘం నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వర్ణకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజు నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల వృత్తుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వివిధ సంక్షేమ పథకాలతో కులవృత్తులపై ఆధారపడి ఉన్న వారికి చేయూతనిస్తూ ఆదుకోవడం జరిగిందని, కులవృత్తుల అభివృద్ధికి పాటుపడిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు గత 12 ఏళ్ల కాలంలో స్వర్ణకారులతోపాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశామని, రానున్న రోజుల్లో కూడా కులవృత్తుల అభివృద్ధిలో నా సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏపీ శేషాచారి, నూతన అధ్యక్షులు చొల్లేటి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి ఎస్. నారాయణ చారి, కోశాధికారి శ్రీరామోజు మురళీధర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటరామయ్య చారి, సలహాదారులు గుండవెల్లి నాగేశ్వర్ చారి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ చారి, ఉప సంయుక్త కార్యదర్శి కృష్ణ చారి, పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




తూప్రాన్ జూన్ 4 సిరి న్యూస్

తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ 1వ వార్డులో చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వార్డు సభ నిర్వహించారు ఆమె ప్రజలతో మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వీధిలైట్లు డ్రైనేజీ ప్రాబ్లం అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ రమేష్ , రవి శంకర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు

# కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూన్ 4



జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లోని బీరప్ప కామరాతి దేవాలయం సమీపంలో కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరిశీలించగా మిగిలిపోయిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ను కోరారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పలు సామాజిక భవనాలను నిర్మించామని, కురుమ సంఘం సామాజిక భవనం పనులు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, త్వరలోనే మిగిలిపోయిన పనులను పూర్తిచేసి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, మాజీ అధ్యక్షులు చంద్రయ్య, చైర్మన్ బి.నరసింహ, పెద్ద కురుమ జి.యాదయ్య సెల్వోజి జి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్, నార్లకంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి. యాదగిరి, చంద్రశేఖర్, ఈకే. శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎన్.శంకర్, కోశాధికారి ఎన్. జగదీష్ కుమార్, వైస్ చైర్మన్ బాలరాజు, మల్లేష్, సలహాదారులు ఎన్. నాగేష్, ఎన్.పెంటయ్య, కె. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.వేణు, కుల బాంధవులు నార్ల కంటి నరసింహ, నార్ల కంటి కుమార్, నార్ల కంటి ఎట్టయ్య, విష్ణు, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్, కాలనీవాసులు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, బాల మల్లేష్, కె. నిరంజన్, ఎన్. అశోక్, కె.చంద్రయ్య, జీడిమెట్ల డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం



కొల్చారం, జూన్ 4,(సిరి న్యూస్,)

కొల్చారం మండలంలోని కొంగోడ్ గ్రామంలో ఏడవ వార్డులో మన్నే శంకరమ్మ కొద్దీ రోజులనుండి అనారోగ్యాంగా ఉంటూ 5 రోజుల క్రితం చనిపోవడం జరిగింది. కుటుంబ పోషణ పరిస్ధితి విషయం తెలుసుకున్న వార్డు మెంబర్ యాన్నారం యాదగిరి అంతక్రియల్లో పాల్గొని ఐదు రోజుల కార్యక్రమానికి తనవంతు సహాయంగా కుటుంబానికి 4000 రూపాయలు అందజేశారు. యన్నారం యాదగిరి మాట్లాడుతూ గ్రామం లో పేద ప్రజలకు చిన్న చిన్న అవసరాలు కష్టాలు వచ్చినప్పుడు నావంతు సహాయం అందిస్తానని అయన అన్నారు.ప్రజలందరు సస్యశామాల వాతావరమణం లో అందరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ఎల్లపుడు తలుచుకుంటానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ,అరుణ్, ఏగొండ రాజు, ధరణి రాజు, తుపాకుల అశోక్, తుపాకుల మల్లేశం, గుర్రాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

- మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా.

రామాయంపేట, జూన్ 4 (సిరి న్యూస్)







రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రభుత్వానికి సార్ధకత లభిస్తుందని రామా యంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రాణాళికలో భాగంగా, రామాయంపేట మున్సిపాలిటీ 3వ వార్డు, 4వ వార్డు, 5వ వార్డులలో డా.మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా అన్నదాతలకు మేలు చేసేందుకు వివిధ రకాల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి వారిని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళుతున్నట్లు ఆమె వివరించారు. తెలంగాణలో అభివృద్ధి జరగడం కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు లావణ్య నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు, బైరం స్వప్న కుమార్, దేవుని రంజిత్, రవి,కొక్కు ప్రవీణ్ కుమార్, మద్దెల మాధవి, చౌదరి చరితతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలు పాల్గొన్నారు.అంతేకాకుండా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యూత్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగిందన్నారు .పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను మరియు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన చర్యల గురించి మరియు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని భవిష్యత్తు తరాలకు ప్రజలందరూ మార్గదర్శకంగా బాధ్యతగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు చెప్పడం జరిగింది.

## శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన స్థానిక

### మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 4**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని చింతల్ న్యూ వివేకానంద నగర్లో నూతనంగా నిర్మించిన విజయ గణపతి దేవాలయ మండల పూజ కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా ఈ ఆలయాన్ని ఇంత గొప్పగా నిర్మించిన స్థానిక ఆలయ కమిటీ సభ్యులకు కాలనీవాసులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, ఆ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆ స్వామి వారిని ఆకాంక్షించారు.. ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పూజారులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుచ్చి రెడ్డి గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు దాస్ గౌడ్, విశాల్, అనిల్ కుమార్, బుచ్చిరెడ్డి, క్రాంతి కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## కర్దనూరులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే జిఎంఆర్

### రూ.65 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**రామచంద్రపురం (పటాన్చెరు, జూన్ 04,(సిరి న్యూస్):**

ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్దనూరు గ్రామం సిద్దార్థ కాలనీలో రూ.65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గురువారం ఉదయం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.కర్దనూరు సిద్దార్థ కాలనీలో సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత దీర్ఘకాలంగా ఉన్న రహదారి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కుమార్, ఇంజనీరింగ్ విభాగం డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజన్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు ముందస్తు చర్యలు...

### నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు వేగం

### సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్



**రామచంద్రపురం(పటాన్ చెరు), జూన్ 5 (సిరి న్యూస్):**

పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా నూతన సబ్స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) తెలిపారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాన్చెరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇండోర్ సబ్స్టేషన్తో పాటు సింఫనీ కాలనీ, పోచారం, లకడారం సబ్స్టేషన్ల పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాదారం, రామేశ్వరంబండ, ఉస్మాన్నగర్, బొల్లారం ప్రాంతాల్లో కొత్త సబ్స్టేషన్ల ఏర్పాటుకు భూ కేటాయింపులు పూర్తయ్యాయని చెప్పారు.నియోజకవర్గంలో ఇనుప, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఘాతంతో పశువులు మృతి చెందిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. అవసరమైతే పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను కూడా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఏడీఈలు సంజయ్, దుర్గాప్రసాద్, నాగరాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వార్డు సభలో సమస్యల వెల్లువ..

- **సమస్యలపై గళమెత్తిన సుంకోజు దామోదర్..**

**రామాయంపేట, జూన్ 4 (సిరి న్యూస్)**





ప్రజాపాలన వార్డు సభలో భాగంగా రామాయంపేట పట్టణంలోని 3,4,5 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలో సమస్యలు వెల్లువెత్తాయి. చిత్తారమ్మ ఆలయ ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు సభకు మున్సిపల్ కమిషనర్ రవీందర్ సిబ్బందితో పాటు మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ తో పాటు,పాలక మండలి కౌన్సిలర్లు బైరం స్వప్న, దేవుని రంజిత్, గజవాడ నాగరాజు,విపక్ష కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్ కుమార్, చౌదరి చరిత, మద్దెల మాధవి, కో–ఆప్షన్ సభ్యులు, స్థానిక తహసిల్దార్ రజనీకుమారి,పలు వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను తెలియజేయాలని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తమ వార్డు పరిధిలోని ప్రజల ఇబ్బందులు, కాలనీల సమస్యలపై సంకోజు దామోదర్ చారి మాట్లాడిన తీరు సభలో ప్రధానంగా నిలిచింది.

**సమస్యలపై గళమెత్తిన సుంకోజు దామోదర్ చారి**

రామాయంపేట పట్టణంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా సంకోజు దామోదర్ మాట్లాడుతూ, బీసీ కాలనీ రోడ్డు గత 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు కావడం జరిగిందని గుర్తుచేశారు. ఈ బీసీ కాలనీ రోడ్డును ఆయా వార్డుల ప్రజలు ప్రతిరోజూ నిత్యం తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఈ రోడ్డు గత సంవత్సరమే మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ రోడ్డుపై ఒకవైపు గుంతలు తీసి, మరొకవైపు కంకర రోడ్డుతో ఎత్తుపల్లాలుగా ఉండడం వల్ల తాము తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వివరించారు. ఎంతో మంది వాహనదారులు ఇక్కడ స్లిప్ అయి కిందపడి గాయాలపాలవుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి ఈ అసంపూర్తి రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాలాజీ కాలనీలో గత 30 నుండి 40 సంవత్సరాల నుండి ప్రజలు నివాస ప్రాంతాలను ఏర్పరుచుకున్నారని దామోదర్ తెలిపారు. ఇక్కడ నివాసాలు ఉన్న కాలనీల్లో సుమారు 8 నుండి 9 రోడ్లు ఇప్పటికీ, అవి మట్టి రోడ్లుగానే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతం బస్టాండ్కు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ, ఇంతవరకు ఈ రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చలేకపోయారని విమర్శించారు. ఇప్పటికైనా కాలనీ ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకొని, సిమెంట్ రోడ్లతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దామోదర్ స్పష్టం చేశారు. దీనిపై సంబంధిత మున్సిపల్ చైర్మన్తో పాటు కౌన్సిలర్లు, పాలక వర్గం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.వార్డుల్లో పారిశుధ్య సమస్య కూడా తీవ్రంగా ఉందని సంకోజు దామోదర్ చారి ఫిర్యాదు చేశారు. కాలనీల్లోకి ప్రతిరోజూ చెత్త బండ్లు రావడం లేదని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఈ విషయాలపై ప్రత్యేక చొరవ తీసుకొని, తమ వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చేలా ఈ విధమైన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి సంకోజు దామోదర్ చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో, మురికి కాలువలు, సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు కాలనీ మహిళలు సభ దృష్టికి తీసుకువచ్చారు. కనీసం వీధిలైట్లు కూడా లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సభ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారు. అనంతరం పలు కాలనిలకు చెందిన దామోదర్ రావు, భాస్కర్, సాల్మన్ రాజు తదితరులు సమస్యలపై ఏ కరువు పెట్టారు.



# అన్నదాతలు అధైర్య పడొద్దు

- **ప్రతి ధాన్యం గింజను చివరి వరకూ కొంటాం.**
- **జిల్లాలో 71,327 మంది రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు.**
- **57,496 మంది రైతులకు 616.93 కోట్ల రూపాయల చెల్లింపులు.**
- **200 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జూన్,04(సిరిన్యూస్)**





అన్నదాతలు అధైర్య పడొద్దని ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నుంచి అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం చివర గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఈ రోజు వరకు 71,327 మంది రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 57,496 మంది రైతుల లకు రూపాయలు 616.93 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయన్నారు.200 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసి కేంద్రాలను మూసివేయడం జరిగిందనీ, ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని హమాలి , లారీలను ధాన్యం పూర్తి కానీ కేంద్రాలకు తరలించి వేగంగా అన్లోడింగ్ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దేవకుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి.

- **నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయండి.**
- **నా సహకారం ఎప్పుడూ ఉంటుంది.**
- **చౌదరి సుప్రభాతరావు తో**
- **మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు...**

**రామాయంపేట, జూన్ 4( సిరి న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం చేయాలని, అలాగే మెదక్ శాసనసభ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. గురువారం నాడు మాజీ మంత్రి హరీష్ రావు ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత రావు, ఆ పార్టీ యువ నాయకుడు చౌదరిపృథ్వీ రావు కలిసి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు మెదక్ నియోజకవర్గంలో పార్టీ నీ బలోపేతం చేయడానికి శ్రమించాలని, ఎప్పటికప్పుడు అధికార పార్టీ చేపడుతున్నప్రజా వ్యతిరేక విధానాలు, తప్పుడు పద్ధతులపై రైతులు, యువకులు, విద్యార్థులను, నిరుద్యోగులను సమీకరించి ఉద్యమించాలని ఆయన సుప్రభాత రావు కు తెలియజేశారు. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, మెదక్ నియోజకవర్గంలోని నాయకులకు,కార్యకర్తలకు ఎప్పుడు తన మద్దతు ఉంటాయని హరీష్ రావు పేర్కొన్నారని సుప్రభాత రావు తెలిపారు.



# బడిబాట కరపత్రాలను విడుదల చేసిన మండల పరిషత్ అధికారి

**వెల్దుర్తి,జూన్ 04,(సిరి న్యూస్)**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి బడిబాట కరపత్రాలను విడుదల చేసిన స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి ఎల్కపల్లి గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభ యందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాలకు సంబంధించిన బడిబాట కరపత్రాలను స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి మాట్లాడుతూ వెల్దుర్తి ఉన్నత పాఠశాల లో గత విద్యా సంవత్సరం పదవ తరగతి లో శత శాతం రిజల్ట్ రావడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పించిందని వచ్చే విద్యా సంవత్సరం నుండి 21 రకాల కిట్టు విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని కావున ప్రైవేటుకు మీ విద్యార్థులను పంపించే కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించగలరని తెలియజేశారు.ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఎక్కువగా రుసుము వసూలు చేయడము,అక్కడ అనుభవం లేని ఉపాధ్యాయులు లేకపోవడం, ప్రైవేట్ కంటే మెరుగ్గా మేము విద్యార్థులకు విద్యను అందిస్తామని తెలియజేస్తూ మీ పిల్లలందరినీ మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని తెలియజేశారు. గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, స్థానిక సర్పంచ్ కాణికే పావని శివలింగం, ఉపసర్పంచ్ ఎంచర్ల పవన్ కుమార్,స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వీరేందర్, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

- స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన..
- ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి...
- సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి...
- పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి – జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్..





**హత్నూర, జూన్ 4,(సిరి న్యూస్)**

హత్నూర పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు.తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు–రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ కు సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ తనిఖీలో హత్నూర ఎస్‌హెచ్‌వో శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరులను వదలొద్దు.

- మాది అవినీతి రహిత పాలన.
- ఉన్నతాధికారుల ఆదేశంతో గది తలుపులు తీశారు.
- రామాయంపేట మున్సిపల్ అవినీతిపై విచారణ...
- మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా.



**రామాయంపేట, జూన్ 4 (సిరి న్యూస్)**

అవినీతి రహిత పాలన అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన ఒక కోటి 60 లక్షల అవినీతి, తాజాగా వెలుగులోకి వచ్చిన 15 లక్షల అవినీతిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో అవినీతి జరిగిందంటూ అకౌంటెంట్ గదికి తాళం వేయగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ కు తాళాలు అప్పగించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా సమక్షంలో అకౌంటెంట్ గది తాళాలు తెరిచిన కమిషనర్ రవీందర్ పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు. చెత్తబుట్టల కొనుగోలు, బీజింగ్ పౌడర్, మొక్కలు, ట్రీగార్డ్ల కొనుగోలులో ఒక కోటి ₹60 లక్షల రూపాయలు అవినీతి జరిగిందన్న ఆరోపణ నేపథ్యంలో పూర్తిస్థాయిలో రికార్డులు స్వాధీనం చేసుకొని విచారణ చేపడతామన్నారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఎన్నికల ఖర్చు అవినీతిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల డబ్బు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు గుప్తా, శంకర్ గౌడ్,కోక్కు ప్రవీణ్ కుమార్, దేవుని రంజిత్, బైరం స్వప్న కుమార్,మద్దెల మాధవి రమేష్, చౌదరి చరిత, కో ఆప్షన్ సభ్యులు గౌస్ తో పాటు పలువు రు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడమే లక్ష్యం

- అన్నారం వార్డులో డ్రైనేజీ సమస్యలపై చైర్మన్ ఆకస్మిక పరిశీలన
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, జూన్ 4 (సిరి న్యూస్):**

ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామం 8వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను గురువారం ఆయన పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్‌తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించిన చైర్మన్, స్థానిక ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలకు గల కారణాలను అధికారులను అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల ఆరోగ్యానికి భంగం



కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కిషన్, రమేష్, నాయకులు రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలో ప్రజా సమస్యలపై అధికారుల దృష్టి

- ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తాం
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్నారంలో వార్డు సభ
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల, జూన్ 4( సిరి న్యూస్):**

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలోని 4, 5, 6, 7, 8 వార్డులలో గురువారం మున్సిపల్ కమిషనర్ దశరథ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలు సర్వే నంబర్లకు సంబంధించిన సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన అంశాలను సభలో ప్రస్తావించారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా సర్వే నంబర్ల వివాదాలు, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సేవలు అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు గోకర్ నిర్మల, తుపాకుల రాధిక, ఆకుల మాధవి, సంజీవరెడ్డి, కిషన్, రమేష్, రాజిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యురాలు నూర్జహాన్, నాయకులు రాజు, వెంకట్రాంరెడ్డి, శేఖర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాపన్నపేట జూన్ 4 (సిరి న్యూస్) :**

మండల పరిధిలో గల నాగ్సన్ పల్లి గ్రామంలో మంద ఆంజనేయులు చనిపోయిన విషయం తెలుసుకున్న ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ఆర్థికంగా 5000 రూపాయలు అందజేశాడు. ఈ కార్యక్రమంలో శేఖయ్య గాంధీ కిరణ్ శ్రీనివాస్ మల్లేశం గణేష్ యాదగిరి ప్రశాంత్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభలో గ్రంధాలయం కోసం వినతి



**మునిపల్లి, జూన్ 4 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రంథాలయం కోసం స్థలం కేటాయించాలని గ్రామస్తులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని 225 సర్వే నంబర్ పరిధిలో ఉన్న వెంచర్‌లో గ్రామ అభివృద్ధి కోసం కేటాయించాల్సిన 38 గుంటల భూమిని గ్రంథాలయ భవనం నిర్మాణానికి అప్పగించాలని కోరారు.ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి వెంచర్ యజమానిని పలుమార్లు సంప్రదించినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో గ్రామస్తులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు 225 సర్వే నంబర్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని, ప్రస్తుత యజమానులకు నోటీసులు జారీ చేయాలని సబ్ రిజిస్ట్రార్ అధికారిని కోరుతానని కార్యదర్శి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ మమత నాగేష్, ఉప సర్పంచ్ అఫ్సర్, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు జి. శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.వినతి పత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బ్యాంక్ మేనేజర్ ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు!

## పబ్బ రమేష్ గుప్తా!!

**శివంపేట. జూన్ 4 (సిరి న్యూస్ )**



శివంపేట మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకు కు నూతనంగా బ్యాంకు మేనేజర్ రాజేష్ నియమితులైనారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బ రమేష్ గుప్తా, స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, బ్యాంకు మేనేజర్ ను పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, మరియు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రింక్ అండ్ డ్రైవ్ 80 వేల జరిమానా

**తూప్రాన్ జూన్ 4 సిరీ న్యూస్**

తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ డీడీ తనిఖీలు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి వారికి కోర్టు ద్వారా ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.80,000 జరిమానా విధించబడినది.అదేవిధంగా, ఈ–పెట్టి కింద 4 కేసులు నమోదు చేయగా, వాటికి సంబంధించి మొత్తం రూ.40,000 జరిమానా విధించబడ్డాయి ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా తమ ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**రామాయంపేట, జూన్ 4 (సిరి న్యూస్)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా గురువారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజ్ లో అటవి శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మానవుల బాధ్యత అను అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది . అందులో డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై తమ తమ అభిప్రాయాలను వ్యాసం రూపంలో చక్కగా వివరించడం జరిగింది . డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ తరపున DBC పోచారం బీట్ అధికారి రాము, పోచారం సెక్షన్ ఆఫీసర్ భీమ్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుదుబుద్దిన్ మరియు అటవీ క్షేత్ర అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవపేట రైతుల ఆందోళన

- వరి ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో..

**హత్నూర , జూన్ 04,(సిరి న్యూస్)**

నవబ్ పేట గ్రామానికి చెందిన రైతులు తమ వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హత్నూర తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నర్సాపూర్–జోగిపేట్ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు, సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ "ఏడీ డౌన్ డౌన్", "ఏపీఎం డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.రైతుల ఆందోళనతో నర్సాపూర్–జోగిపేట్ ప్రధాన రహదారిపై రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే వరి కోతలు పూర్తయ్యాయని, ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో వర్షాలు పడితే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.

**రైతుల డిమాండ్:**

వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నవబ్ పేట రైతులు ప్రభుత్వాన్ని

# ప్రజపాలన ప్రగతి ప్రణాళిక ప్రతేక వార్డు సభలో ప్రజల నుండి దాఖాసస్తులు స్వీకరిస్తున్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత

**సదాశివపేట, జూన్ 04, :**

సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డునందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమీషనర్ తౌటం శివాజి, స్థానిక పట్టణ సీఐ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మరియు ప్రస్తుత కోఆప్షన్ మెంబర్ మునిపల్లి సత్యనారాయణలు కౌన్సిలర్ షాజ్జి భాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు వార్డుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ వార్డు సభల్లో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రత్యేక వార్డు సభల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, "జల్ సంచయ్–జల్ భాగీదార్" కార్యక్రమం కింద వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, మొక్కలు నాటడం వంటి అంశాలపై కమీషనర్ చర్చించారు.అదేవిధంగా పట్టణ సీఐ వెకటేష్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులు మరియు అభివృద్ధి సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళలు భద్రత తమ భద్రత కొరకు షీ టీంకు ఫోన్ చేయాలంటే 112 కు కాల్ చేయాలని 12వ వార్డు ప్రజలకు తెలియ జేశారు. ప్రజలకు ఎటువంటి ప్రాబ్లమ్స్ ఉన్న పోలీస్లను ఆశ్రహించవచ్చని అన్నారు. అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ సభలు దోహదపడతాయని సీఐ వెంకటేష్ అన్నారు.కావున 12వ వార్డు ప్రజలు మన వార్డుకు సంబంధించిన ప్రతేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పులిమామిడి మమత తమ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు చీలం మాధవి, ఆర్పి శారద, ఓబీ అనిత, శశికళ, మంజుల, శైలజ, ధనలక్ష్మి , లావణ్య, రాధాబాయి, మాధవి గౌడ్, నీలి అంబదాస్, వేణు, కె. క్రిష్ణ, తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ బి సిఈని కలిసిన ఎమ్మెల్యే సంజయ్



**హైదరాబాద్ బ్యూరో, జూన్ 04, :**

తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్, సిఈ హం వెంకటేశ్వర రావులను మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల ఆదేశాల మేరకు జగిత్యాల నియోజవర్గంలో సుమారు 65 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకి నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరగా, దానికి స్పందించిన సీఎం రేవంత్ మంత్రి నిధులు తక్షణమే మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఎన్సి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజవర్గంలో దాదాపు 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి సీఎం రేవంత్ హామీ ఇవ్వడం జరిగిందని, త్వరలోనే జగిత్యాల దాని చుట్టూ ఉన్న గ్రామాల్లో వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు, రోడ్ల వెడల్పు తదితర రోడ్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట, జూన్04, :**

సదాశివపేటపట్టణంలోని గురునగర్ కాలనీలో బ్రమ్మ కుమారీస్ సంస్థ వారు నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు ప్రకృతికి ఆభరణాలని, పర్యావరణ సమతుల్యతకు అవి ఎంతో అవసరమని తెలిపారు.ప్రభుత్వాలు చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణపై యువత ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సురక్షితంగా ఉంటుందని పులిమామిడి రాజు అన్నారు. రానున్న వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బి. కె అన్నపూర్ణ, రాధిక, నర్సింలు, పురం రజిని, శంకర్, ప్రజలు పృథ్వీ రాజ్, గంట శివన్న, బ్రమ్మ కుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.



# తూప్రాన్ అక్షర స్కూల్లో పర్యావరణ దినోత్సవం




**తూప్రాన్, జూన్ 04, :**

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ పట్టణంలోని అక్షర స్కూల్లో ఉపాధ్యాయినులు గురువారం వినూత్న ప్రదర్శన చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని, పర్యావరణ హిత ధరిత్రియే పుడమి జనులకు రక్షయనే సందేశాలనిస్తూ పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీ మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


# ధర్మాజీపేట ధాన్యాన్ని ఈ రైస్ మిల్లులకు తరలించాలి

**• ఉత్తర్వులు ఇచ్చిన సిద్దిపేట డిఎస్ఓ**

**దుబ్బాక ప్రతినిధి, జూన్ 04, :**

దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట (బీరప్ప ఏరియా) 9వ వార్డులో ఉన్న ఐకేపీ మెప్మా వద్ద కొనుగోలు కేంద్రంలో మిగిలిపోయిన వరి ధాన్యం సుమారు 3000 బ్యాగుల వరకు ఉంటుందని, వర్షం వస్తే బస్తాలు తడిసిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వీటిని రైస్ మిల్లులకు తరలించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మాజీపేట 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతికి రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వనం రమేష్ గురువారం మీడియాతో మాట్లాడుతూ తాను చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ వెంటనే స్పందించి డిఎస్ఓ కు దాన్యం తరలించేందుకు రైస్ మిల్లులను గుర్తించి ఐకేపీ నిర్వాహకులకు, రైస్ మిల్లులకు ఉత్తర్వులు అందజేయాలని సూచించారని పేర్కొన్నారు. కలెక్టర్ సూచనల మేరకు డిఎస్ఓ గురువారం ధర్మాజీపేట ఐకేపీ కేంద్రం నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. మిరుదొడ్డి మండలంలోని రెండు రైస్ మిల్లులకు, అక్బర్ పేట భూంపల్లి మండలంలోని ఒక రైస్ మిల్లుకు ఒక్కో రైస్ మిల్లులో వెయ్యి క్వింటాళ్ల చొప్పున తరలించాలని ఉత్తర్వుల్లో డిఎస్ఓ పేర్కొన్నారని రమేష్ తెలిపారు. కలెక్టర్కు తాను చేసిన విజ్ఞప్తి ఫలించి ధాన్యం తరలింపు ఉత్తర్వులు వెళ్ళడం పట్ల కౌన్సిలర్ వనం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు కౌన్సిలర్ రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.




Dharmajipet Village Dubbak Mandal - Rice Mill Allotment

4.6.2026

# మల్లారం కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరుస్తాం - సర్పంచ్

**దమ్మపేట, జూన్ 04, :**

దమ్మపేట గ్రామ పంచాయతీ 13వ వార్డు మల్లారం కాలనీలో వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలలో భాగంగా గురువారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, 13వ వార్డు సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కలిసి కాలనీలో తిరిగారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్ల జంక్షన్లకు తూరలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డు దాటని పరిస్థితిని చూసి తూరలు వేయడానికి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదే విషయం పై సర్పంచ్ కు మల్లారం కాలనీ వాసులు పిర్యాదులు చేశారు. పలువురు సిమెంట్ రోడ్లు కావాలని, ఇండ్లకు అడ్డంగా ఉన్న కరెంటు స్థంబాలను తీయాలి అని, ఇంకుడు గుంత పథకం తెలియచేయగా ఆసక్తి గలవారు అప్లై చేసుకుంటాము అన్నారు. సిమెంట్ రోడ్డు అంచుకు, డ్రైనేజ్ పై కంచెలు వేసినవారికి తొలగించాలి అని, పాడుబడ్డ ఇండ్ల స్థలం యజమానులకు ఫోన్ చేసి చుట్టూ ప్రక్కల వారికి పాములు వస్తున్నాయి అని శుభ్రం చేయించాలి అన్నారు. పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గ్రామస్తులు రొయ్యల కుమార్,, పండూరి వీరబాబు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**టీపీటీఎఫ్ నాయకుల వినతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 04, :**

సిద్దిపేట జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా బాధ్యతలు చేపట్టిన వరగంటి శాస్త్రిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా శాఖ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు ఎస్ కనకయ్యతో కలిసి డీఈఓతో సమావేశం అయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగు నెలల స్కావెంజర్ వేతనాలు, 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మూడు నెలల స్కావెంజర్ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని వెంటనే విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణ ఉత్తర్వులను త్వరితగతిన జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రామస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మహమూద్, జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్, రాములు, జిల్లా కార్యదర్శి రాంరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింలు, సత్తయ్య, ఎల్లం, రాములు, రాజేందర్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదగిరి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# బౌరంపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి నేతృత్వంలో బౌరంపేట గ్రామంలో మహా ధర్నా

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 04, :**

బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి నేతృత్వంలో బౌరంపేట గ్రామ బొడ్రాయి సర్కిల్‌లో మహాధర్నా జరిగింది. బౌరంపేట గ్రామంలో తీవ్రమైన డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం బీజేపీ ఈ ధర్నాను నిర్వహించింది. గత రెండేళ్లుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు తెలిపారు. ఎస్సీ బస్తీ, పోచమ్మ గుడి, మల్లన్న కుంట కమాన్, చాకలి మన్నెమ్మ, ఆకులపాడు ఇంటి మధ్య రోడ్డు, ఇందిరమ్మ కాలనీ ఇండ్ల మధ్యలో, ఆర్ కే ఫస్ట్ ఫేజ్‌లో వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, దీంతో శాశ్వత పరిష్కారం కోసం బౌరంపేట గ్రామ ప్రజలతో కలిసి బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, నర్సింహా చారి, కొమ్ము ప్రశాంత్, బాలగారి శ్రీకాంత్, దుగురు సత్యనారాయణ, వినోద్, మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.



# సుచిత్రలో ఘనంగా "స్ప్రింట్ డయాగ్నస్టిక్స్" మొదటి వార్షికోత్సవం

**• ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**

**కుత్బుల్లాపూర్, జూన్ 04, :**

గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని స్ప్రింట్ దయాగ్నస్టిక్స్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్సలో బయో ఫైర్ అనే నూతన టెక్నాలజీతో అత్యుత్తమ సేవలను అందించడం ప్రజల పట్ల వారికి ఉన్న సేవా దృక్పథాన్ని తెలియజేస్తుంది. ప్రజా సేవలో అద్భుత టెక్నాలజీతో ముందుకు సాగుతున్న "స్ప్రింట్ దయాగ్నస్టిక్స్" మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం స్ప్రింట్ దయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్ప్రింట్ దయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, స్ప్రింట్ దయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్,వీరారెడ్డి నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఆటో బలరాం, నదీమ్ రాయ్, చంద్ర శేఖర్ రెడ్డి, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, డీజే రమేష్, బాబీ, మహేష్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కీ రోలు

**క్రమంగా పెరుగుతున్న ప్రైయారిటీ**
**ట్రెండ్ కు తగ్గట్టుగా ఏర్పాటు**
**అప్పుడు ఇంటి బయట ఉండేది**
**ఇప్పుడు ఇంటి లోపలే**
**ఇది లేకపోతే టేస్టే కష్టమంటున్న జనాలు**
**కిచెన్ లో కంపల్సరీగా మారిన వైనం**
**కొత్త కొత్త రూపాల్లో దర్శనం**
**అవసరమున్నట్టుగా తయారీ**
**ఆన్ లైన్ లోనూ విరివిగా లభ్యం**

**ఇదే నిజం, తెలంగాణ బ్యూరో:**

నాటి నుంచి నేటికీ కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు ఇంకా కొనసాగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. అందులో ఒకటి రోలు. టెక్నాలజీ పెరుగుతూ, కొత్త యంత్రాలు, వస్తువులు మార్కెట్ లోకి వస్తున్నా ఈ రోలుకు మాత్రం రోజురోజుకు ప్రైయారిటీ పెరుగుతుంది తప్ప తగ్గడంలేదు. మస్ట్ అండ్ షుడ్ గా మారిపోయింది. ఇప్పుడు ఏ ఇంటిలో చూసినా ఇది కనిపిస్తోంది. కిచెన్ లో దీనికి ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తున్నారు. అతి జాగ్రత్తగా కాపాడుకుంటూ దానిని అవసరం రీత్యా వాడుతున్నారు. నాటి రోజుల్లో ఇంటి బయట మాత్రం ఈ రోలులు దర్శనం ఇచ్చేవి. కానీ, ఇప్పుడివి ఇంట్లో కిచెన్ కనిపిస్తున్నాయి. వాళ్లు ఎంత సిరిమంతులైనా సరేనా వారింటిలో ఖచ్చితంగా రోలు కనిపిస్తుంది. ఇటు మార్కెటల్లోనూ విరివిగా లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లు, ఇతర పెద్ద పెద్ద షాపుల్లోనూ లభ్యమవుతున్నాయి.

**రోలు లేకపోతే నో టేస్ట్**

ఇప్పుడు గ్రైండర్లు, ఇతర వస్తువులు ఉన్నాయి. కానీ, అప్పట్లో ఇవేమీ లేవు. దీంతో ఏమైనా దంచాలన్నా, నూరాలన్నా రోలులోనే దంచేవారు. అయితే, గ్రైండర్లు, ఇతర వస్తువులు మార్కెట్లో ఉన్నా తాము రోలుకే ఎక్కువగా ఇంపార్టెన్సీ ఇస్తున్నామంటూ జనాలు చెబుతున్నారు. అందుకు కారణం కూడా చెబుతున్నారు. అదేమంటే.. రోలులో దంచినవాటితో చేసిన ఆహారం చాలా టేస్టీగా ఉంటుందని, అది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. దంచేందుకు పెద్దగా టైం కూడా పట్టడంలేదని చెబుతున్నారు. అందుకోసమే రోలును ఎక్కువగా వాడుతున్నామని చెబుతున్నారు.

**చిన్న చిన్నగా కనిపిస్తూ..**

నాటి రోజుల్లో రోలులు పెద్ద సైజులో ఉండేవి. కానీ, వీటిని ఇప్పుడు అవసరం తగ్గట్టుగా తయారు చేస్తున్నారు. దంచేందుకు అప్పట్లో రోకలి బండ ఉండేది. కానీ, ఇప్పుడు దానిని కూడా రాయితోనే చేస్తున్నారు. చేతితో పట్టుకుని దంచే విధంగా రోలులను తయారు చేస్తున్నారు. నలుపు రాయి, ఇతర రాళ్లతో వీటిని తయారు చేస్తున్నారు. చూడడానికి కూడా అందంగా కనిపించేలా వీటిని తయారు చేస్తున్నారు. వాటిని తోపుడు బండ్లపై, రోడ్ల వెంటా విక్రయిస్తున్నారు. అటు షాపుల్లోనూ ఇప్పుడు లభ్యమవుతున్నాయి.

**సైజును బట్టి ధరలు..**

అయితే, వీటి ధరలు కూడా మాములుగానే ఉన్నాయని చెబుతున్నారు. సైజును బట్టి వాటి ధర ఉంటుందని, రూ. 200 నుంచి ప్రారంభమవుతాయని విక్రతలు చెబుతున్నారు. అవసరాన్ని బట్టి కూడా తయారు చేస్తున్నామని పేర్కొంటున్నారు. మిగతా వస్తువుల మాదిరిగా జనాలు వీటికి ఎక్కువ ప్రైయారిటీ ఇస్తున్నారని చెబుతున్నారు.

**జీవనోపాధిగా**

పలువురు వీటిని తయారు చేస్తూ వాటిని విక్రయించి జీవనోపాధిని పొందుతున్నారు. తయారు చేసినంక వాటిని తోపుడు బండ్లు, సైకుళ్లు, వాహనాలపై తిరుగుతూ అమ్ముతున్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై కూడా విక్రయిస్తూ కనిపిస్తుంటారు.

**ఆన్ లైన్ లోనూ లభ్యం..**

రోలులు ఆన్ లైన్ లోనూ లభ్యమవుతున్నాయి. వీటిని జనాలు ఎక్కువగా కొనడంతోటి సదరు సంస్థలు రోలులను తయారీదారులతో ముందుగా ఎక్కువ సంఖ్యలో తయారు చేపిస్తున్నారు. వాటిని ఆన్ లైన్ లో పెట్టి విక్రయిస్తున్నారు. ఎట్ ప్రైజెంట్ రోలులకు భారీగా డిమాండ్ ఉందని చెబుతున్నారు.



# వారం రోజుల్లో చుండ్రుకు చెక్..

చుండ్రు ప్రస్తుతం అనేక మందిని సతాయిస్తున్న సమస్య. దీనికి ఎన్ని రకాల మందులు వాడినా తగ్గినట్టే తగ్గి మళ్ళీ వచ్చేస్తుంది. ప్రతి రోజూ తలస్నానం చేస్తున్నా కొందరిల ఈ సమస్య తీరదు. ఎన్నో ప్రయత్నాలు చేసినా లాభాలు అంతగా కనిపించవు. ఈ చుండ్ర సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు నల్లు దుస్తులు వేసుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతుంటారు. ఎందుకంటే.. నల్లు దుస్తులపై చుండ్రు పడితే చాలా అసౌకర్యంగా ఉంటుంది. అది మనతో పాటు మన పక్కన కూర్చునే వారిని కూడా అసౌకర్యానికి గురి చేస్తుంది. అందులోనూ చలికాలం వచ్చిందంటే చుండ్రు సమస్య విపరీతమవుతుంది.

మరికొందరిలో అయితే ఈ చుద్ర సమస్య తీవ్రంగా ఉండి.. వారు నానా అవస్థలు పడుతుంటారు. ఈ చుండ్రు సమస్యకు అనేక రకాల చికిత్సలు ఉన్నప్పటికీ అవన్నీ కూడా చాలా ఎక్స్‌పెన్సివ్ కావడంతో చాలా మంది వాటిని చేయించుకోవడానికి వెనాకడుతుంటారు. అయితే కొన్ని చిట్కాలతో ఈ చుండ్రు సమస్యను ఇంట్లోనే తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చుండ్రు సమస్య సతాయించేదే అయినా.. దీనిని తగ్గించుకోవడం సులభమేనని నిపుణులు చెప్తున్నారు. ఈ చిట్కాలను వినియోగించడం ద్వారా వారం రోజుల్లోనే చుండ్రు సమస్య నుంచి ఉపశమనం పొందొచ్చని సౌందర్య నిపుణులు చెప్తున్నారు. మరి ఆ చిట్కాలు ఏంటో తెలుసుకుందామా..

**టీ ట్రీ ఆయిల్:** ఈ నూనెను వాడే క్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. దీనిని నేరుగా జుట్టుకు అప్లై చేయకూడదు. అలా చేస్తే పలు ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. ఈ నూనెను మూడు నాలుగు చుక్కలు షాంపులో కలుపుకోవాలి. ఆ షాంపుతో ఎప్పటిలానే తలస్నానం చేసేయాలి. టీ ట్రీ ఆయిల్‌లో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు చుండ్రు సమస్యను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి చుండ్రు సమస్యను చాలా వేగంగా తగ్గిస్తాయి.

**ఆపిల్ సైడర్ వెనిగర్:** చుండ్రు సమస్యను తగ్గించడంలో ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా మంచి ఫలితాలను అందిస్తుంది. నీరు, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను సమపాలలో తీసుకోవాలి. వాటిని బాగా మిక్స్ చేసి ఆ మిశ్రమాన్ని జుట్టుపై స్ప్రే చేయాలి. అలా 1520 నిమిషాల ఉంచి ఆ తర్వాత సాధారణ షాంపుతో తలస్నానం చేసేయాలి. ఇలా వారంతో రెండు మూడు సార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్యకు గుడ్‌బై చెప్పొచ్చని నిపుణులు అంటున్నారు.

**నిమ్మరసం, కొబ్బరి నూనె:** రెండు మూడు చెంచాల కొబ్బరి నూనె తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ రసాన్ని బాగా కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని తలకు బాగా పట్టించి 30 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపుతో తలస్నానం చేసేయాలి. నిమ్మరసం ఫంగస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె మన తలకు కావాల్సిన తేమను అందిస్తుంది. ఇలా తరచూ చేయడం ద్వారా వారం రోజుల్లో చుండ్రు సమస్య సమసిపోతుంది.

**కలబంద:** కలబంద ముక్క ఒకటి తీసుకుని దాని గుజ్జును తలకు బాగా పట్టించాలి. ఒక 30 నిమిషాలు ఆగిన తర్వాత వాష్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చుండ్రు తగ్గుతుంది. కలబంద జుట్టుకు కావాల్సిన తేమను అందించడం పాటు ఫంగస్‌ను తగ్గించడమే కాకుండా జుట్టుకు కావాల్సిన మరెన్నో పోషకాలను కూడా అందిస్తుంది.

**మెంతులు, పెరుగు:** రెండు చెంచాల మెంతులను తీసుకుని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే వాటిని మెత్తని పేస్ట్‌లో గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లో రెండు చెంచాల పెరుగు వేసు బాగా కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తనస్నానం చేసేయాలి. మెంతులు, పెరుగు రెండూ కూడా జుట్టును శుభ్రపరచడంతో పాటు చుండ్రు పొరను తొలగించడానికి బాగా పనిచేస్తాయి.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.